UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: 27677242; Fax No: 27650366; email:aputf2000@yahoo.com

President : I.VENKATESWARA RAO 9490300570 General Secretary : P.BABU REDDY 9490300650

| Honry.President | Associate President | Associate President | Treasurer |
|---|---|---|---|
| N.NARASIMHUDU | K.VIJAYAGOWRI | N.VENKATESWARLU | K.SANJEEVA REDDY |
| 9948235614 | 8985383255 | 9177434213 | 9490300639 |


ప్రచురణార్థం తేది.07.01.2016

# ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు 60 ఏండ్లు తక్షణం వర్తింప చేయాలి

సాగునీటి అభివృద్ధి సంస్థ (ఐసిడీ)లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుండి 60 సం॥లు పెంచుతూ ఇచ్చిన ఉత్తర్వులు అబియన్సులో పెట్టడాన్ని ఏపి జేఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు వర్తింపజేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తుంటే యిచ్చిన వారికి రద్దు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్ర విభజన తదుపరి 19 నెలలు గడిచాయని రమారమి 200మంది 3 నెలల్లో ఈ రాయితీని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు న్యాయస్థానం 60 సం॥ల పెంపు ప్రభుత్వరంగ సంస్థలకు వర్తింపజేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఇంతకాలం తర్వాత ప్రభుత్వరంగ సంస్థలకు పదవీవిరమణ వయసు పెంపుదలకు ప్రభుత్వం విధాన నిర్ణయం తీసు కోవలసి ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి హామీలు ఏమైనాయని ఆయన ప్రశ్నించారు.

స్వయంప్రత్తిపత్తి గలిగిన ప్రభుత్వరంగ సంస్థల పాలకమండళ్ళు తమ ఉద్యోగులకు 60 సం॥లు పెంచుతూ చేసిన తీర్మానాలను ఆమోదించకుండా కాలయాపన చేయడం ప్రభుత్వ దుర్బుద్ధి తెలియజేస్తుందన్నారు. ఈ తీర్మానాలను తక్షణం ఆమోదించాలని లేనిచో ప్రభుత్వరంగ సంస్థల సిబ్బంది చేసే ఆందోళనకు జెఏసి అండగా ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

(ఐ.వెంకటేశ్వరరావు)

జెఏసి సెక్రటరీ జనరల్